అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 200 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శనివారం 17 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

## బీఆర్ఎస్ తో బంతాట ..

# కేసీఆర్ గవర్నర్ అంట !

**అక్షర విజేత హైదరాబాద్ :** బీఆర్ఎస్ గత ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలు అయింది. ఈ ఏడాదిలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటుని కూడా గెలుచుకోలేక చతికిలపడింది. మరో నాలుగున్నరేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉండాలి. గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంది. అలాంటి బీఆర్ఎస్ కి పదవులు ఎలా వస్తాయి అంటే నోట్లో బూరెలు వండితే ఎందుకు రావు అని సెటైర్లు పడుతున్నాయి. తెలంగాణాను తెచ్చామని తెలంగాణా రాజకీయాలను శాసించామని గట్టిగా ఒకనాడు చెప్పుకున్న బీఆర్ఎస్ కి ఇపుడు ఎంతటి దైన్యం ప్రాప్తించింది అంటే రెండు జాతీయ పార్టీలు బీఆర్ఎస్ ని బంతాట ఆడుకుంటున్నాయి. బీఆర్ఎస్ ఒక రాజకీయ పార్టీ. పాతికేళ్ళుగా కొనసాగుతున్న పార్టీ. అలాంటి పార్టీ శీలాన్ని శంకిస్తూ కాంగ్రెస్ లో విలీనం అవుతోంది త్వరలో అని బీజేపీ నేతలు ప్రచారం చేస్తూంటే లేదు బీజేపీతో విలీనం అంటూ కాంగ్రెస్ నేతలు గట్టిగా సౌండ్ చేస్తున్నారు. విలీనం ఏంటి మేము మళ్ళీ అధికారంలోకి వస్తాం ఏకంగా యాభై ఏళ్ల పా దాటి బీఆర్ఎస్ తెలంగాణలో రాజకీయంగా తన ఉనికిని బలంగా చాటుకుంటుందని కేటీయార్ ఒక పక్కన ఢంకా భజాయిస్తున్నారు. అయినా సరే ఈ విలీనం ప్రచారం ఆగడం లేదు. అది ఇపుడు ఎంతదాకా వెళ్ళింది అంటే బీఆర్ఎస్ విలీనం అయితే ఏ పదవులు ఆ పార్టీ నేతలకు దక్కుతాయో లిస్ట్ చదివి మరీ వినిపిస్తున్నారు. రెండు జాతీయ పార్టీల నేతలు. ఢిల్లీ టూర్ లో ఉన్న తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడుతూ బీఆర్ఎస్ బీజేపీతో విలీనం ఖాయమని ఒక బాంబు లాంటి వార్తనే పేల్చారు. అంతే కాదు ఈ విలీనం తరువాత కేసీఆర్ ఏదో ఒక రాష్ట్రానికి గవర్నర్ అవుతారని కేటీఆర్ కి కేంద్ర మంత్రి పదవి ఇస్తారని, తెలంగాణా అసెంబ్లీలో విపక్ష నేతగా హరీష్ రావుని నియమిస్తారని కవితలు నలుగు రాజ్యసభ ఎంపీలతో సమానంగా బెయిల్ ఇచ్చి బిగ్ రిలీఫ్ అందిస్తారరని తన మాటలను బీఆర్ఎస్ నేతలు ఖండించినా ఇదే నిజం అని గట్టిగా చెప్పారు. దానికి బీజేపీ నుంచి కూడా గట్టి కౌంటర్ పడింది. కంద్ర మంత్రి బండి సంజయ్ రేవంత్ రెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్ ని ఖండిస్తూ బీజేపీతో కానే కాదు కాంగ్రెస్ తోనే బీఆర్ఎస్ విలీనం అవుతుందని తన జోస్యం వినిపించారు. అలా విలీనం అయితే కేసీఆర్ కి కాంగ్రెస్ లో ఏఐసీసీ స్థాయిలో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారని, అలాగే కేటీఆర్ కి పీసీసీ చీఫ్ పదవి ఇస్తారని హరీష్ రావుకు రాష్ట్ర మంత్రి పదవి ఇస్తారని, కవితకు రాజ్యసభ ఎంపీ పదవి ఇస్తారని బండి సంజయ్ అంటున్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ గతంలో పొత్తులు పెట్టుకుని పదవులు పంచుకున్న చరిత్ర ఉందని అందుకే ఆ పార్టీల మధ్యనే విలీనం ఉంటుంది తప్ప తమకు ఏమిటి సంబంధమని ఆయన ప్రశ్నిస్తున్నారు. మరో వైపు చూస్తే బీఆర్ఎస్ కి విలీనం తప్ప మరో దారి లేదా అన్న చర్చ కూడా సాగుతోంది. ఎందుకు బీఆర్ఎస్ ని ముందు పెట్టి రెండు జాతీయ పార్టీలు రాజకీయ చెడుగుడు ఆడుతున్నారు అన్న ప్రశ్నలు కూడా వస్తున్నాయి. బీఆర్ఎస్ కి భవిష్యత్తు లేదని ఇతర పార్టీలు తేల్చడం ఎంతవరకూ సబబో అర్థం కావడంలేదు అని అంటున్నారు. అయితే తెలంగాణలో రెండు జాతీయ పార్టీలు ఉండాలని మధ్యలో బీఆర్ఎస్ ని లేకుండా చేయాలన్న ఉద్దేశ్యంతోనే ఇలా ప్రచారం చేస్తున్నారు అని గులాబీ పార్టీ నేతలు మండిపడుతున్నారు. మరి ఇంతకీ బీఆర్ఎస్ విషయంలో విలీనం అని పదే పదే చెబుతున్న మాటలే నిజం అవుతాయా లేక 2028 లో ఆ పార్టీ జూలు విదిలిస్తుందా అంటే వేచి చూడాల్సిందే.

### ఎక్సైజ్ శాఖ అధికారులు

## ఉన్నట్టా లేనట్టా...?

-వైన్ షాప్ సిండికేట్ దందాపై పలుమార్లు కథనాలు రాసిన పట్టించుకోని వైనం
-ఎక్సైజ్ అధికారుల అండదండలతో రెచ్చి పోతున్న లిక్కర్ మాఫియా
-మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు ఉన్నారని ఆరోపణలు
-ఈ అంశంపై జిల్లా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్న స్థానికులు



**అక్షర విజేత : వరంగల్ బ్యూరో** గత కొద్ది రోజుల నుండి రాయపర్తి మండల కేంద్రంలో ఉన్న అక్షయ వైన్స్ షాప్ నుండి అక్రమంగా మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తు, స్టిక్కర్ పేరుతో లిక్కర్ దందా కొనసాగిస్తున్నారని, అక్షర విజేత దినపత్రికలో ప్రచురించినప్పటికీ, ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చీమ కుట్టనట్టు వ్యవహరించడం చర్చనీఅంశంగా మారింది. ఈ దందాను కట్టడీ చేయవలసిన ఎక్సైజ్ అధికారులే, లిక్కర్ మాఫియాకు కొమ్ము కాస్తున్నారా అనే ఆరోపణ అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తుంది. వైన్ షాప్ యజమానులు మాత్రం ఎవరు ఏమి రాసుకున్న, మమ్ములను ఏమి చేయలేరు అంటూ, మాట్లాడుకోవడం ఆస్యాస్పదంగా మారింది. దీని మూలంగా ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నట్లా లేనట్లా అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. వైన్ షాప్ యజమానులు కల్తీ మద్యం కూడా అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి, కానీ స్థానిక ప్రజలు మాత్రం ఇది నిజమే అంటున్నారు. దీనికి కారణం ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగానే వైన్ షాపుల సిండికేట్ దందా, ఇటు కల్తీ మద్యం అమ్మకాలు"మూడు పువ్వులు ఆరు కాయలుగా" కొనసాగడం విశేషం. కావున జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి లిక్కర్ మాఫియా ఆగడాలకు, అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

### -సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.జగదీష్



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి** తొర్రూర్ మండలానికి చెందిన ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.జగదీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవరు విధిగా వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని

ఆటోలో ఓనర్ యొక్క వివరాలు కనిపించేలా నేమ్ బోర్డు ఏర్పరిచాలని, బస్టాండ్ వద్ద విచ్చలవిడిగా ఆటోలను పార్కింగ్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. జగదీష్ కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూర్ఎస్సై జి. ఉపేందర్ పాల్గొనడం జరిగింది.

## గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలి

### -అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం దీపిక పోలీస్ సిబ్బందికి ఆదేశం



**అక్షరవిజేత,పాయకరావుపేట:** గంజాయి అక్రమ రవాణా సహా నాటు సారా తయారీపై ఉక్కు పాదం మోపాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం.దీపిక పాయకరావుపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజును ఆదేశించారు.కాకినాడ నుంచి జిల్లా కేంద్రం అనకాపల్లి వెళ్తున్న ఎస్పీ దీపిక శుక్రవారం ఆకస్మికంగా పాయక రావుపేట పోలీసు స్టేషన్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె స్టేజి రికార్డులను పరిశీలించారు.

గంజాయి అక్రమ రవాణా,నాటు సారా తయారీ పై పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాల కట్టడికి అవసరమైతే ఆకస్మిక, డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని అదేశించారు. ఇక్కడ తరచూ రిపోర్ట్ అవుతున్న నేరాల గురించి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజును ఆరా తీశారు.పెండింగ్ కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించిన మీదట ఆయా కేసుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్న ఎస్పీ వాటి పరిష్కారానికి సంబంధించి తగు సూచనలు సలహాలను అందజేశారు.రౌడీ షీటర్లు సహా చెడునడత కలిగిన వ్యక్తుల వివరాల గురించి తెలుసుకున ఎస్పీ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. సర్కిల్ పోలీస్ స్టేషన్ కు సంబంధించి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, శాంతి భద్రతల పరిరక్షణ తదితర కీలక అంశాలను ఎస్పీ దీపిక సిఐ అప్పలరాజు ని అడిగి తెలుసుకున్నారు.జిల్లా ఎస్పీ దీపిక వెంట నర్సీపట్నం సబ్ డివిజన్ ఇన్చార్జి డీఎస్పీ బి.అప్పారావు,ఎస్సై బి.జోగారావు,ఏఎస్ఐ జె.గోవిందరావు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# దాతలు ముందుకొస్తే మండలాల వారీగా అన్న క్యాంటీన్లు : ప్రత్తిపాటి

### -చిలకలూరిపేటలో 3 అన్న క్యాంటీన్లు ప్రారంభించిన ప్రత్తిపాటి





**అక్షర విజేత చిలకలూరిపేట** పేదల ఆకలి తీర్చాలన్న ప్రభుత్వ మహత్ సంకల్పానికి తమవంతు సహాయానికి దాతలు కూడా ముందుకు వస్తే మండలాలవారీగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నట్లు తెలిపారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఆర్థికంగా స్థిరపడిన వారు అన్న క్యాంటీన్లకు ఒకరోజు వారి పేరుమీద పుట్టినరోజులు కావచ్చు, జ్ఞాపకార్థం కావచ్చు, కుటుంబాల్లో జరిగే వివిధ కార్యక్రమాలు కావచ్చు.. అలాంటి వారంతా ఒకరోజు అన్న క్యాంటీన్‌కు ఎంత ఖర్చు అవుతుందో అంత మొత్తం ఇస్తే వారి పేరుపై ఆహారం పంపిణీ చేస్తామన్నారు. చిలకలూరిపేటలో శుక్రవారం 3 క్యాంటీన్లను ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఎన్ఆర్టీ సెంటర్, అడ్డరోడ్ సెంటర్, గడియార స్తంభం సెంటర్‌లో అన్న క్యాంటీన్లను ప్రారంభించిన తర్వాత ప్రజలకు ఆహార పదార్థాలు వడ్డించారు. అక్కడే క్యాంటీన్‌లో అధికారులు, నాయకులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన పేదల కడుపునింపేందుకు అన్న క్యాంటీన్లు ఎంతో దోహదపడతాయన్నారు. మరీ ముఖ్యంగా ఉదయాన్నే లేచి పనులకు వెళ్లేవారికి అన్నక్యాంటీన్లు అక్షయపాత్రగా ఉంటాయని తెలిపారు. ఇదే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్లలో రూ.5కే అల్పాహారం అందించడం జరుగుతుందని, ఇడ్లీ, పూరి, పొంగలి, దోశ తిని పనులకు వెళ్లొచ్చని, మళ్లీ మధ్యాహ్నానికి భోజనం అందిస్తారన్నారు. ఎక్కువ సమయం పనిచేసే వారు మళ్లీ రాత్రి భోజనానికి కూడా రావచ్చన్నారు. రూ.300, రూ.400, రూ.500 సంపాదించుకుంటే అందులో 15 రూపాయలతో మూడు పూటలా కడుపునింపుకునే పథకమే ఈ అన్న క్యాంటీన్ల అని అన్నారు. ఒక్కో మనిషికి ఆహారం సరఫరా చేయడానికి రూ.90 నుంచి రూ.100 ఖర్చవుతుందని, రూ.75 నుంచి రూ.85 వరకు దాతల సహకారం గానీ ప్రభుత్వం గానీ భరిస్తుందన్నారు. ఈ సదుపాయం పేదలకు ఆర్థికంగా ఎదిగేందుకు కూడా దోహద పడుతుందని అభిప్రాయపడ్డారాయన. దీంట్లో మిగిలే సేవింగ్స్‌తో పిల్లల చదువులకో, ఇల్లు కట్టుకోవడానికో, ఆ కుటుంబం అభివృద్ధి చెందేందుకు ఉపయపడే ఉందన్నారు. గత పాలకులు అన్న క్యాంటీన్లను కేవలం రాజకీయ కక్షతో ఎన్టీఆర్ పేరు ఉందనో, చంద్రబాబుకు పేరు వస్తుందనో ఐదేళ్లు మూసేసి పేదవాడి కడుపు కొట్టారని మండిపడ్డారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రావడంతో తిరిగి పునఃప్రారంభించడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పిలుపు మేరకు అన్న క్యాంటీన్లకు దాతలు సాయం చేస్తే అది పేదవాడికి సాయం చేసినట్లు అవుతుందని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలను చిన్నాభిన్నం చేశారని, మచ్చలేని ఐఏఎస్, ఐపీఎస్‌లపై మచ్చ వేసి తలదించుకునే పని చేశారని, వారంతా సిగ్గుపడుతున్నారని అన్నారు. భవిష్యత్తులో అలా జరగకుండా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఒక నిర్ణయం తీసుకొని అమలు చేసేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్‌లు పనిచేయాలని, ఇలాంటి వారు దేశం మొత్తం మీద వేలల్లోనే ఉంటారని, వారు ఎక్కడైతే అవినీతికి పాల్పడిన, వ్యవస్థలను సరిదిద్దకపోయినా, చట్టాన్ని గౌరవించకపోయినా దేశంలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. ఏ ఉన్నతాధికారి కూడా తప్పు చేయకుండా చట్టబద్ధంగా ఉంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లు ఉంటుందని, ప్రజలకూ వారిపై గౌరవం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. కొంతకాలంగా జరుగుతున్న అరెస్టులపైనా స్పందించిన ప్రత్తిపాటి తప్పు చేశారు కాబట్టే అరెస్టు చేశారని, తప్పు చేయనటువంటి వారిని గత వైసీపీ ప్రభుత్వం లాగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అరెస్టు చేయదని అన్నారు.

# కాగజ్ నగర్ ఆసిఫాబాద్ లో బంద్ ప్రశాంతం





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**
కాగజ్ నగర్ లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. పట్టణ వ్యాపారస్తులు బంద్ కు స్వచ్ఛందంగా మద్దతు తెలిపుతూ తమతమ దుకాణాలను బంద్ చేశారు. కూరగాయల దూకాణాలు, కిరాణా, వర్తక దుకాణాలు, వైన్స్, థియేటర్లు, పూర్తిగా బంద్ చేయడంతో మార్కెట్ అంతా వెలవెలబోతోంది. కాగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో నాయి బ్రాహ్మణులు పోటీ చేసి సత్తా చాటాలి

### -యువశక్తి నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మురహరి నిరంజన్ నాయి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని గ్రామాల్లో వార్డ్ మెంబర్ నుండి సర్పంచ్ వరకి నాయి బ్రాహ్మణ కులస్తులు పోటీ చేసి రాజకీయ సత్తా చాటాలని జిల్లా యువశక్తి నాయి బ్రాహ్మణ సేవా సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మురహరి నిరంజన్ నాయి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధనవంతులు, బలవంతులు, పెత్తందారులు మన కులాన్ని తరతరాల నుండి అణిచివేస్తున్న బూర్జువా వర్గాల కబంధహస్తాల నుంచి విముక్తికై నాయి బ్రాహ్మణులు స్థానిక సంస్థల ఎన్నికలే ఏజెండాగా ముందుకు సాగాలన్నారు. రాజకీయ గుర్తింపు లేనిదే హక్కుల సాధన అసాధ్యమని, కాబట్టి మన సోదరీ, సోదరులు సమన్వయంతో మన ఉనికిని నిరూపించేందుకు.. ఎలక్షన్లలో ఓడిన, గెలిచిన మన కుల గుర్తింపుకై ఎన్నికలే తొలిమెట్టుగా భావించి.. రాజ్యాధికారంలో వాటాకై.. అభ్యుదయ భావాలు కలిగిన మన కులాన్ని గుర్తించే వారి సహాయ, సహకారాలతో ఎన్నికలలో పోటీ చేయాలని నాయి బ్రాహ్మణ కులస్తులకు నిరంజన్ నాయి పిలుపునిచ్చారు..

# నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుతో హర్షం వ్యక్తం చేసిన కొండాపూర్ ఖుర్దు గ్రామస్తులు

### -నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

### -మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కు ధన్యవాదాలు తెలియజేసిన కొండాపూర్ ఖుర్ధు గ్రామస్తులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** గత సంవత్సరం అసెంబ్లీలో మాట్లాడుతూ వికారాబాద్ నియోజక వర్గంలో పలు గ్రామాలు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను కోరగా వారు సానుకూలంగా స్పందించి నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు కోసం కృషి చేశారని అన్నారు. ధరూర్ మండలంలోని కెరెల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కొండాపూర్ కుర్దు నూతన గ్రామపంచాయతీ అవడం పట్ల గ్రామం అభివృద్ధి చెందుతుందని మా గ్రామాన్ని మేమే పరిపాలించుకునే అవకాశం వచ్చిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు కొండాపూర్ కుర్దు గ్రామానికి చెందిన ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

# కాంగ్రెస్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### -జాతీయ కాంగ్రెస్ నిర్ణయంతోనైనా రాష్ట్రంలో కులగణన ప్రారంభించాలి

### -బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణనలో సమగ్ర కులగణన చేపట్టాలనే ప్రధాన డిమాండ్ తో దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలలో కాంగ్రెస్ తరపున పర్యటించి కులగణన సాధనకై జాతీయ స్థాయిలో ఉద్యమిస్తామని ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ పీసీసీ, ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రులతో జరిగిన అత్యున్నత సమావేశంలో దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన కోసం అన్ని రాష్ట్రాల్లో పర్యటించి దేశవ్యాప్తంగా కులగణన ఉద్యమాన్ని ఉధృతం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడం హర్షనీయమన్నారు. బీసీలు చేస్తున్న పోరాటాలకు మద్దతుగా కులగణన కోసం కాంగ్రెస్ కూడా ముందుకు రావడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. కులగణనపై రాహుల్ గాంధీ మొదటి నుంచి సానుకూలంగా ఉన్నారని, రాహుల్ గాంధీ ఆదేశాలతోనైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కదిలి వచ్చి వెంటనే కులగణన ప్రారంభించి..కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీలకతీతంగా, కులాల కతీతంగా బీసీలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

# అటల్ బిహారి వాజ్పేయికి నివాళులర్పించిన బిజెపి నాయకులు




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**
భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి సందర్భంగా వికారాబాద్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే శివరాజ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాములు, జిల్లా కార్యాలయ కార్యదర్శి యాదగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి పాండురంగం, అమర్నాథ్, సువాని తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల నివారణకు వ్యక్తి పురోభివృద్ధికి విద్య యే ప్రధానం

-పదవ తరగతి గౌడ విద్యార్థుల ప్రతిభా పురస్కార వేడుకలో వక్తల అభిప్రాయం.



అక్షరవిజేత.జనగామ : సమాజంలోని ఏ వృత్తి వారికైనా సమస్యల నివారణకు వ్యక్తి పురోభివృద్ధికి విద్య ప్రధానమని కౌండిన్య పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల ప్రతిభ పురస్కారాల వేడుకలో పాల్గొన్న జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ గౌడ్ జిల్లా పంచాయతీ అధికారి స్వరూప అభిప్రాయపడ్డారు. కౌండిన్య పరపతి సంఘం అధ్యక్షుడు కుర్రేముల యాదగిరి



అధ్యక్షతన జరిగిన వేడుకలో 2023-24 విద్యా సంవత్సరంలో 10/10 మార్కులు సాధించిన గౌడ విద్యార్థులకు నగదు పారితోష్కాలతో పాటు జ్ఞాపకాలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న అనేకమంది ఉన్నత శిఖరాలను అధిరోహించారని కష్టపడి చదివి ర్యాంకులు సాధించడం వల్ల తల్లిదండ్రులను సంతృప్తి పరచడంతో పాటు తాము జీవితాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడవచ్చునని అన్నారు. జనగామ ప్రాంతానికి చెందిన ఐ ఏ ఎస్ అధికారి బుర్ర వెంకటేశం ఈ తరం విద్యార్థులకు ఆదర్శమని వారు ఎంతో శ్రమపడి విద్యార్థిగా విద్యాభ్యాసం చేస్తూనే ట్యూషన్లు బోధించి, ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరానికి చేరారని వక్తలు గుర్తు చేశారు. నగదు పురస్కారాలు అందుకున్న వారిలో జి. నవ్య, పి. కిషోర్, వి. హర్షిత, డి. నితిన్, కే. వర్ధిని, పి. భావన, పి. సాయికిరణ్ లు ఉన్నారు. ఈ సందర్భంగా ఇటీవల తమ ఉద్యోగంలో పదోన్నతి పొందిన పరపతి సంఘం సభ్యులు ఎం. ఐలయ్య, బి.



చొక్కయ్య, బి. సుధాకర్, టి. సిద్దిమల్లయ్య, ఏ నగేష్, డి. రమేశ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం గౌ. అధ్యక్షుడు కన్న పరశురాములు మాట్లాడుతూ పరపతి సంఘం ప్రారంభం నుండి యాదగిరి నేతృత్వంలో ఆర్థిక అభివృద్ధితో పాటు విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహించి సభ్యులలో సౌభ్రాతృత్వం ఐక్యతను పెంపొందిస్తున్నారని అంటూ వారి కార్యవర్గ సభ్యులను అభినందించారు. జిల్లా డి. ఓ. కె. రాంప్రసాద్, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు పెద్ది వసంత మెమోరియల్ ట్రస్టు చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు మెకపోతుల ఆంజనేయులు, సంఘం కార్యదర్శి అంబటి రాజయ్య, ఉపాధ్యక్షుడు వి. విజయకుమార్, కోశాధికారి దూడల రమేష్, నాయకులు అంబటి అంజయ్య, మాచర్ల ప్రభాకర్, రాజబోస్, బూరుగు శ్రీనివాస్, బైరాగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

-మంత్రి దామోదరకు విన్నవించిన ఎమ్మెల్యే జీఎంఆర్



అక్షర విజేత పటాన్చెరువు పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో కలిసి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు.

ప్రధానంగా మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరారు. పటాన్చెరు పట్టణంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

# మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే : సీపీ



అక్షర విజేత సిద్దిపేట జులై 1 నుంచి దేశ వ్యాప్తంగా నూతన చట్టాలు అమలు చేయడం జరిగిందని సీపీ అనురాధ తెలిపారు. సంబంధిత బాధితులకు, మహిళలకు, పిల్లలకు నూతన చట్టాలు అండగా, రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు, బాలికల రక్షణ గురించి రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే అని అన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యమందించాలి

-జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

-వైద్యులను నియమించాలని కలెక్టర్ కు వినతి



అక్షరవిజేత,జైనూర్ : రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆదేశించారు. శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి తనిఖీ నిర్వహించారు. రోగులతో వివరాలు అడిగి తెలుసుంటున్నారు. ఆసుపత్రిలో నమోదు అవుతున్న రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత పై ఆరా తీశారు. త్వరలో ప్రత్యేక అంబులెన్సు అందుబాటులో ఉంచుతామని హామిచ్చారు. అనంతరం స్వచ్ఛనం పచ్చదనం కార్యక్రంలో భాగంగా మొక్కలు నాటారు.

## వైద్యులను నియమించాలి

గిరిజన మూడు మండలాలకు పెద్ద ఆసుపత్రి అయినా జైనూర్ ఆసుపత్రిలో వైద్యులను నియమించాలని ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కనక యాదవ్ రావు, సన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్ లు వేరు వేరుగా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 6 గురు వైద్యులున్న జైనూర్ ఆసుపత్రిలో ఇప్పుడు కేవలం ఒకే ఒక డాక్టర్ ఉన్నారని , దీంతో ప్రజలకు వైద్య సేవలు అందడం లేదన్నారు. మూడు మండలాల నుండి రోగులు ఆసుపత్రికి రాగా చికిత్స అందక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. అదే విధంగా కావల్సిన మేరకు వైద్య సిబ్బంది కూడా లేరన్నారు. లింగాపూర్ వైద్యుడు సిద్దార్థ ను డిప్యూటీ డీఎమ్ఎచ్ఓ గా నియమించడంతో ఆ ఆసుపత్రుల్లో వైద్యమందడం లేదన్నారు. 102 అంబులెన్సు లో ప్రసూతి కేసులో ఉట్నూర్ ఆసుపత్రికి పంపకుండా నేరుగా రిమ్స్ కు పంపేలా చూడాలన్నారు. దీంతో కలెక్టర్ స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంలో జిల్లా వైద్యాధికారి తుకారాం, వైద్యుడు అశోక్, నాయకులు భీమరావు, దౌలట్ తదితరులున్నారు.

# ఉత్తమ సేవకుడికి అరుదైన గౌరవం

-సేవే మార్గం-సేవే లక్ష్యంతో నిస్వార్థంగా పని చేసే పోలీస్ గుండేటి సుధాకర్

-ఉత్తమ హెడ్ కానిస్టేబుల్ గా ప్రభుత్వ గుర్తింపు

-పంద్రాఆగస్టు రోజున కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో విధులను నిర్వహిస్తున్న ఉత్తమ పోలీస్ సేవకుడికి అరుదైన గౌరవం దక్కింది. సేవే మార్గం-సేవే లక్ష్యంతో పనిచేస్తున్న ఆయన..నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ..ప్రజలకు సేవలను అందించడమే అతను నైజంగా పెట్టుకున్నాడు. ఈ సందర్భంగా ఆగస్టు 15న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయనను ప్రభుత్వం ఉత్తమ హెడ్ కానిస్టేబుల్ గా ఎంపిక చేసి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించి సత్కరించింది. ఆయనే హెడ్ కానిస్టేబుల్ గుండేటి సుధాకర్..వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలో గుండేటి పుష్ప-సామెల్ దంపతులకు నవంబర్ 10, 1972న జన్మించిన సుధాకర్ 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సంగెంలో, ఇంటర్ హన్మకొండలోని సికెఎం కాలేజీలో, డిగ్రీ హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీలో గల ఎస్ డి ఎల్ సి లో విద్యనభ్యసించారు. చిన్నప్పటినుండే కష్టపడే తత్వాన్ని అలవర్చుకున్న ఆయన..కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించారు. కష్టంతో కాకుండా..ఇష్టంతో చదివి తన చిరకాల ఆకాంక్షను నెరవేర్చుకున్నాడు. పోలీస్ విధుల్లో చేరాడు. తొలుత 1994న హన్మకొండ పోలీస్ స్టేషన్ లో విధుల్లో చేరిన ఆయన ఆ తర్వాత 3 సంవత్సరాల పాటు స్పెషల్ పార్టీలో పని చేశారు. అనంతరం ఇంతేరాగంజ్, ఏటూర్ నాగారం, మిల్స్ కాలనీ, తొర్రూరు, డోర్నకల్, స్టేషన్ ఘనపూర్ లలో విధులను సమర్థవంతంగా నిర్వహించిన ఆయనను జిల్లాల బదిలీల క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు..మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో విధుల్లో చేరినప్పటి నుండి ఆయన క్రిమినల్స్ పై కఠినత్వం..ప్రజలపై మమకారం..చేసే వృత్తిలో నీతి, నిజాయితీ..ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ..వృత్తి ధర్మంలో..మంచికి మారుపేరుగా పేరు ప్రఖ్యాతులు గడిస్తూ..ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి నిలువెత్తు ప్రతిరూపంగా సుధాకర్ నిలుస్తున్నారు. సుధాకర్ ను రెండుసార్లు ఉత్తమ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ నుంచే ఎంపిక చేయడం గమనార్హం. గత జనవరి 26న జరిగిన గణతంత్ర దినోత్సవంలో ఉత్తమ హెడ్ కానిస్టేబుల్ గా ఎంపిక చేసి, ఉత్తమ సేవా అవార్డును అందించిన ప్రభుత్వం..ఈనెల ఆగస్టు 15న జరిగిన స్వాతంత్ర దినోత్సవంలో ఉత్తమ హెడ్ కానిస్టేబుల్ గా ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించి..ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడారు. పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు..చదువు నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చేలా తోడ్పాటునందించిన పోలీస్ ఉన్నతాధికారులకు, తోటి పోలీస్ సహచర్లకు, ముఖ్యంగా మొగుళ్లపల్లి మండల ప్రజలకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ రుణం ఈ జన్మలో తీర్చుకోలేనిదని..మొగుళ్లపల్లి మండల ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటాన్నారు గుండేటి సుధాకర్..



# శ్రీశైలంలో వైభవంగా ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు





అక్షరవిజేత, శ్రీశైలం : శ్రీశైల దేవస్థానం ధర్మ ప్రచారంలో భాగంగా శ్రావణ రెండవ శుక్రవారం కావటంతో చంద్రవతి కల్యాణ మండపంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం వరలక్ష్మీ వ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి వరలక్ష్మీదేవివారిని సమంత్రకంగా ఆవాహన చేయడం జరిగింది. తరువాత శ్రీసూక్తవిధానంలో వ్రతకల్ప పూర్వకంగా వరలక్ష్మీదేవివారికి షోడశోపచార పూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఆలయ అర్చకులు వ్రతకథను పఠించి వ్రతమహిమా విశేషాలను భక్తులకు తెలియజేశారు. చివరగా నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది.మొత్తం 1500 మందికి పైగా భక్తులు ఈ సామూహిక వ్రతాలలో పాల్గొన్నారు.ఈ వ్రతంలో పాల్గొన్న వారందరికీ మొట్టమొదటిసారిగా చీర, రవికవస్త్రం,తులసి మొక్కలను అందజేసిన అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం మరియు అన్న ప్రసాదాల ఏర్పాట్లు నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు దంపతులు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్. రవణమ్మ, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, అధ్యాపక ఎమ్. పూర్ణానందం,పలువురు అర్చకస్వాములు, వేదపండితులు, పలు విభాగాల పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్దిపేటలో జూనియర్ డాక్టర్ల నిరసన




**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా కేంద్రంలో జూనియర్ డాక్టర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వైద్యురాలి హత్యను నిరసిస్తూ నిరసన చేపట్టారు. స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల నుంచి భారీ ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# హామీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధమే



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గన్ పార్క్ వద్ద చెప్పిన విధంగా 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేస్తే రాజీనామాకు హరీశ్ రావు ఇప్పటికీ సిద్ధమే అన్నారు. రుణమాఫీ, ప్రభుత్వ పథకాలు రాని వారికి సమాధానం చెప్పే కాంగ్రెస్ నాయకులే సిద్దిపేటకు రావాలన్నారు. హరీష్ రావు రాజీనామాపై రేవంత్ రెడ్డి చేతకాని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.

# ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర



**అక్షర విజేత మందమర్రి** ఆదివాసీల హక్కుల మరియు సమస్యల పరిష్కారం కోసం ఆదివాసి నాయకుడు పెందుర్తి ధర్మం పాదయాత్ర చేపట్టారు తిర్యాని నుండి మొదలైన ఈ పాదయాత్ర శుక్రవారం మందమర్రి కి చేరింది .ఈ సందర్భంగా మందమరి.ఆదివాసి సంఘం నాయకులు ఆయనకు స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ధర్మం మాట్లాడుతూ సీఎంను కలిసి ఆదివాసుల సమస్యలు విన్నవించుకుంటానని ఆయన పేర్కొన్నారు అనేక సంవత్సరాలుగా ఆదివాసీలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు ఈ కార్యక్రమాల్లో ఆదివాసి సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్ మరియు నాయకులను రాజ్కుమార్ అరుణ్ పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టారు



**అక్షర విజేత సిద్దిపేట** రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే హరీశ్ రావు వెంటనే ఇచ్చిన మాటకు నిలబడి రాజీనామా చేయాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15లోగా రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫి అమలు చేశారని అన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట రూరల్ మండలం చింతమడక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి.

ఈ కార్యక్రమంలో విద్యాలయం మొత్తం తిరిగి విద్యార్థులు ప్రశాంతంగా చదువుకొని ఉండేందుకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, విద్యార్థులు ఉపాధ్యాయుల సంఖ్య ఎంత అని ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయానికి వచ్చే రహదారి నిర్మానం మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలని, డార్మిటరీ లేకపోవడంతో తరగతి గదిలోనే ఉంటున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 15 బాత్రూంలు,15 మరుగుదొడ్లు నిర్మించాలని, విద్యాలయం ఆవరణలో విద్యుత్ దీపాలు అమర్చాలని ప్రిన్సిపాల్ మాధవి జిల్లా కలెక్టర్ ను కోరగా విద్యాలయానికి రోడ్డు మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా మరుగుదొడ్లు, బాత్రూంల నిర్మాణానికి మరియు విద్యాలయ ఆవరణలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు.

అనంతరం డార్మెంటరీని సందర్శించి విద్యార్థుల వంట కొరకు ఉపయోగిస్తున్న బియ్యం, కూరగాయలు, పప్పులు, కోడిగుడ్లు ఇతర వంట సామాన్లను మరియు పరిశుభ్రతను పరిశీలించారు. రోజు ఏ రకమైన వంటలు విద్యార్థులకు వండి పెడుతున్నావని వంట మనిషిని అడిగి తెలుసుకుని శుభ్రంగా వంటలు చేసి వేడివేడిగా విద్యార్థులకు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ అన్నం తినక ముందు తిన్న తర్వాత కచ్చితంగా చేతులను కడుకోవాలని, ఆహారాన్ని వృధా చేయకుండా మీకు వడ్డించిన మొత్తం ఆహారాన్ని తినాలని, ఆహారం రుచికరంగా లేకుంటే ప్రిన్సిపాల్ కు చెప్పాలని అన్నారు.

అనంతరం ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం మరియు స్నాక్స్ శుభ్రంగా వండి వేడిగా వడ్డించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సరిగా ఆహారం తినకపోతే శారీరకంగా సరిగా ఎదగరు కాబట్టి వారు కచ్చితంగా ఆహారం తీసుకునేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ హరికిరణ్ కుమార్, ఎంపీడీవో మురళీధర్ శర్మ, ఈడబ్ల్యూ ఐడిసి ఏఈ షఫీ తదితరులు ఉన్నారు.

# ఉమ్రా రాష్ట్ర అధ్యక్షుడిగా వికారాబాద్ వాసి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** ఉమ్రా (యునైటెడ్ ముస్లిం రైట్స్ అసోసియేషన్) ఐక్య ముస్లిం హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడిగా వికారాబాద్ కు చెందిన ఎం.డి. యాసీన్ ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం.డి. యాసీన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎం. డి. ఇంతియాజ్,
సంయుక్త కార్యదర్శి గా షేక్ గౌస్ పాష,సమన్వయ కర్తగా షేక్ మౌలాలి,సహ అధ్యక్షుడిగా ఎం.డి. హబీబ్ లను ఎన్నుకున్నారు.
ఈ సందర్భాన రాష్ట్ర మైనారిటీ విభాగం అధ్యక్షుడు "చాంద్ పాష మాట్లాడుతూ 'విద్యావంతుడు, సామాజిక సమస్యల పట్ల అహగాహన ఉన్నవారు, సమస్యా పరిష్కారం పట్ల చిత్తశుద్ధిగల వ్యక్తి ఎం.డి. యాసీన్ అని, వారిని అద్యక్షులుగా ఎన్నిక కావడం హర్షణీయమన్నారు.నూతన అద్యక్షుడిగా ఎన్నికైనా ఎం.డి. యాసీన్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన సంస్థకు అద్యక్షుడిగా ఎన్నిక కావడం తన బాధ్యతను పెంచిందని, ముస్లిం మైనారిటీ అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని, హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా పోరాడుతామని తెలియజేశారు.

# పెబ్బేరులో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**అక్షర విజేత పెబ్బేరు :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పట్ల మహిళలను కించపరుస్తూ బస్ లలో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్స్ లు చేయండి అంటూ అత్యంత ఆవహేళనగా మహిళల పట్ల ఇంత అవమాన కరంగా మాట్లాడి మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ వనపర్తి జిల్లా పెబ్బేరు మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం సుభాష్ చౌరస్తాలో కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ నిరసన కార్యక్రమాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళల ఉచిత బస్ అనుచిత వ్యాఖ్యలను చేసిన కేటీఆర్ పై చర్యలు తీసుకోని మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్,వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, గంధం రాజశేఖర్,కౌన్సిలర్ అక్కమ్మ, భారత్ గౌడ్, మాజీ సర్పంచ్ సురేధన్ గౌడ్, బుర్రమోని రాముల యాదవ్, భాను ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ, షకీల్, దయాకర్ రెడ్డి, శివ సాయి, దాబా సత్తి, నరసింహ నాయుడు, మలపల్లి రామన్ గౌడ్ రాము, శివ, నరసింహ గౌడ్, వెంకటయ్య గౌడ్, సాయి గౌడ్, బాల గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# మెప్మా సిద్దిపేట పట్టణస్థాయి బ్యాంకర్స్ సమావేశం



**అక్షర విజేత సిద్దిపేట** ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ అధ్యక్షతన మెప్మా సిద్దిపేట పట్టణస్థాయి బ్యాంకర్స్ సమావేశం సిద్దిపేట పురపాలక సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాలలో ఉన్నటువంటి మహిళలకు వివిధ వ్యాపారాల నిమిత్తం బ్యాంకులో రుణ సౌకర్యం కల్పించాలని ఇంచార్జ్ ప్రేరణ కమిషనర్ కోరారు. సిద్దిపేట పట్టణంలో 128 మంది మహిళలకు వ్యక్తిగతంగా 12 రకాల వ్యాపారాలు అనగా కూరగాయలు మరియు పండ్లు విక్రయాలు.బేకరీ.పాల ఉత్పత్తి.మైక్ సెట్ మరియు సౌండ్ సెట్.బ్యూటీ మరియు వెల్నెస్ సెంటర్.టెంట్ హౌస్ ఫ్యాన్సీ స్టోర్.కిరాణం &జనరల్ స్టోర్.సారీ రోలింగ్ మరియు డ్రై క్లీనింగ్.ఫుడ్ ట్రక్స్.క్యాటరింగ్ .కుట్టు మిషన్ మరియు గ్రూప్ వ్యాపారాల క్రింద పది రకాల వ్యాపారాలు నిర్వహించుకోవడానికి దరఖాస్తులు సిద్దిపేట మెప్మా విభాగంలో స్వీకరిస్తామని తెలిపారు. ఇట్టి దరఖాస్తులు బ్యాంక్ అధికారులతో పరిశీలించబడి అన్ని అర్హతలు ఉన్న మహిళలకు రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు.

ఇట్టి సమావేశంలో హరి బాబు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ,సాయికృష్ణ .టి ఎమ్ సీ.రమ్య ,జ్యోతి.సి ఓ లు, ఆర్ పి. లు మరియు సిద్దిపేట పట్టణంలోని 32 బ్యాంకుల మేనేజర్ లు, అధికారులు తదితరులు హాజరయ్యారు.



# వాజపేయి వర్ధంతి వేడుకలు

## - రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసిన బీజేపీ శ్రేణులు




**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి**

తొర్రూరు పట్టణంలో మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ మాజీ ప్రధాని, భారతరత్న, పద్మవిభూషణ్, ఉత్తమ పార్లమెంటేరియన్, నవ భారత నిర్మాత, వ్యాఖ్యాత, సుకవి, రచయిత, పార్టీలకు అతీతంగా భారతీయుల మనసులు గెలిచిన మహనీయుడు అటల్ బిహారీ వాజపేయి అని,స్వర్ణ చతుర్భుజితో లక్షలాది కిలోమీటర్ల రహదారులకు అంకురార్పణ చేసిన , మహోన్నత వ్యక్తి అని,సర్వ శిక్ష అభియాన్ తో విద్యారంగంలో చెరగని ముద్రవేసిన మహానేత వాజ్ పేయి అని కొనియాడారు.గ్రామాల్లో గ్రామీణ సఢక్ యోజన పథకం కింద దేశంలో అన్ని ప్రాంతాల్లోనూ రోడ్లు రహదారులు నిర్మాణం చేశారని,మన దేశంలో టెలీ కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి ఇంటర్నెట్,సెల్ ఫోన్ ను పరిచయం చేసింది వాజపేయి అని తెలిపారు. పోఖ్రాన్ లో అణు పరీక్షలు చేపట్టి భారత శాస్త్రవేత్తలు సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వాజపేయి అని, తెలిపారు.బీజేపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు గా అద్వానీ,జోషి, మోడీ వంటి అనేక మంది నేతలను తయారు చేసిన వాజపేయి అభివర్ణించే వాజపేయి వేలాది మంది ముందు, పార్లమెంటులోనూ కవితాత్మకంగా, జనరంజకంగా, పలు విషయాలు ప్రస్తావిస్తూ ప్రసంగించే వారిని తెలిపారు. బ్రహ్మచారిగా ఉండిపోయిన బీజేపీ కురువృద్ధుడు, మంచి కవిగానూ కీర్తి సంపాదించారని,తన రచనలతో భారతీయుల మనసును గెలిచిన జననేత, ఆజన్మాంతం దేశ సేవకై పరితపించిన వాజపేయి గారి వర్ధంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ,బీజేవైఎం రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్, సినీ నటుడు కిన్నెర యాదగిరి,పైండ్ల రాజేష్, గడల శేఖర్, కాగు నవీన్,రాయపురం రాజకుమార్, ఛలపతీ రాజ్,నూకల నవీన్, శీలం శ్రీనాథ్, విజయ్ కుమార్,పప్పుశెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ, శ్రీనివాస్ చారి, నాగేష్,సాయి, శ్రీనివాస్, భాస్కరా చారి, తదితరులు పాల్గొన్నారు..

# హ్యాండ్లూం టెక్నాలజీ డిప్లొమా కోర్సు కు దరఖాస్తుల ఆహ్వానం

**అక్షర విజేత సిద్దిపేట** భారత ప్రభుత్వం, జౌళి మంత్రిత్వ శాఖ నకు సంబందించిన తెలంగాణా రాష్ట్రము లో నూతనంగా మంజూరు కాబడిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూం టెక్నాలజీ, కళాశాల వారు మూడు సంవత్సరాల డిప్లొమా ఇన్ హ్యాండ్లూం టెక్నాలజీ కోర్సు కు ఆసక్తి గల విద్యార్థుల నుండి దరఖాస్తులను కోరుచున్నారు. కేంద్ర ప్రభుత్వం వారు ఈ కళాశాలనందు మన రాష్ట్రము నకు సంబందించిన విద్యార్థులకు 60 సీట్లు కేటాయించినారు ఇట్టి కోర్స్ లో చేరేందుకు పదవ 10 తరగతి ఉత్తీర్ణులు అయిన వారు మరియు వయస్సు జూలై 01, 2024 నాటికీజనరల్ కేటగిరిలో 15 నుండి 23 సం" మరియు ఎస్.సి. / ఎస్. టి. కేటగిరిలో 15 నుండి 25 సం" నిండిన వారు అర్హులు. కావున ఆసక్తి గల విద్యార్థులు ఆగస్టు 31 వ తేది లోగ నిర్ణీత ప్రోఫార్మ లో శ్రీయుత సంచాలకులు, చేనేత & C శాఖ, 3వ ఫ్లోర్ చేనేత భవనం, నాంపల్లి , హైదరాబాద్-500001 వారి కార్యాలయం లో గాని ఈ కార్యాలయము లో గాని అనగా సహాయ సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ, సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం, సిద్దిపేట నందు గాని వారి దరఖాస్తులని సమర్పించవలెనని కోరనైనది. అప్లికేషన్ ఫామ్ మరియు పూర్తి సమాచారం కోసం. టి ఎస్ హెచ్ టి.తెలంగాణ.గౌట్.ఇన్ ను సంప్రదించగలరనీ ఇట్టి అవకాశాన్ని ఆసక్తి గల విద్యార్థులు సద్వినియోగ పరచుకోగాలరని తెలియజేయ నైనది.

# గౌరారంలో ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**అక్షర విజేత పిట్లం** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల గ్రామపంచాయతీలో జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ ఈనాటి తరం వారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని , దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని మన దేశ స్వాతంత్ర్య సౌభాత్రుత్వాన్ని కాపాడాలని శాంతికి ప్రతిరూపంగా నిలవటాలని క్రుషిచేయాలని పూజ్య బాపూజీ మహాత్ముడి ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ మరియు వారి తోటి ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ గ్రామ పెద్దలు హన్మంతు రావు పటేల్ అంగన్వాడి టీచర్ మంగమ్మ మాజీ సర్పంచ్ అనసూయ శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపాల శంకర్ మరియు మహేష్ గుప్తా పాఠశాల విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 60000/- రూ ల CMRF చెక్కు ని అందజేసిన

## -డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

## -రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,ఏఐసీసీ కార్యదర్శి



**అక్షర విజేత పెబ్బేర్** హైదరాబాద్ అనారోగ్యా రీత్యా బాధపడుతున్న విజయ్ కుమార్ చారి వైద్య ఖర్చుల నిమిత్తం వారికి ఆర్థిక సహాయం అందించడం కోసం ఇట్టి విషయాన్ని పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లగా వారికి సంబంధించిన వైద్య బిల్లుల నిమిత్తం 60000/- రూపాయల విలువైన CMRF చెక్కు ని విజయ్ కుమార్ చారికి అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,సుబ్బయ్య గుప్తాపాల్గొన్నారు.

# రాంపూర్ లో ఆంజనేయ స్వామి ఆలయంలో జలాభిషేకం





**అక్షర విజేత పిట్లం** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలోని హనుమాన్ మందిరంలో శుక్రవారం ఆంజనేయ స్వామి విగ్రహనికి గ్రామ పెద్దలు,ప్రజలు జలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రతి ఏడాది హనుమాన్ ఆలయంలో నీళ్లను నింపడం జరుగుతుందని అన్నారు.అనంతరం ఆంజనేయ స్వామికి కొబ్బరికాయ కొట్టి,గ్రామంలోని వెంకటేశ్వర ఆలయం వరకు పాదయాత్రగా వెళ్లి వెంకటేశ్వర విగ్రహంకు జలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి,మాజీ ఎంపీటీసీ సునీత బలరాం రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు మందడి బాల్ రెడ్డి,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

# గౌరారం నుండి పాదయాత్రగా బైరాపూర్ విట్టలేశ్వర స్వామి దర్శనం



**అక్షర విజేత పిట్లం** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామ భక్తులు శ్రావణ ఏకాదశి సందర్భంగా ప్రతి ఏటా బైరాపూర్ విఠలేశ్వర స్వామి దర్శనార్థం పాదయాత్రగా బయలుదేరి స్వామి వారి దర్శనం చేసుకుని మొక్కలు చెల్లించుకుంటామని అక్షర విజేత ప్రతినిధితో తెలిపారు.దర్శనానికి పాదయాత్రగా భక్తులు భజన కార్యక్రమాలు చేసుకుంటూ స్వామి వారికి ప్రవచనాలు ఆలకిస్తూ మహిళలు చిన్నలు పెద్దలు అందరూ కలిసి పాదయాత్రగా వెళ్లారు ఈ కార్యక్రమంలో భజన మండలి కొంద్రవిటల్ కుమ్మరి అంజయ్య కుమ్మరి రమేష్ కుమ్మరి శంకర్ కడల లక్ష్మణ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీ నెరవేర్చుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్





**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డి పేట్ మండలం చినూర్ గ్రామ ప్రజలు చినూరు బ్రిడ్జి పూర్తిగా శిధిలావస్థ స్థితి లో ఉందని మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా తాను ఎమ్మెల్యే గా గెలవాగానే బ్రిడ్జి మరమత్తులు చెపిస్తాను అని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే మదన్ మోహన్ 5 లక్షల రూపాయల నిధులు కేటాయించి బ్రిడ్జి మరమత్తులు చెపియడం జరిగింది. గ్రామ ప్రజలు తమ సమస్యను తీర్చిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది

## నేషనల్ లెవెల్ లో గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించిన నల్లమల్ల విద్యార్థి కార్తీక్



**అక్షర విజేత:అచంపేట్** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట వి.ఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ కారటే స్టూడెంట్ నేషనల్ లెవల్ లో గ్రాండ్ ఛాంపియన్షిప్ కప్ సాధించిన నల్లమల్ల విద్యార్థి వి కార్తీక్ నేషనల్ లెవెలో కప్ సందించిన కార్తీక్ ను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ. ఆత్మరక్షణ శిక్షణ అనేది అందరికి అవసరం ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణ శిక్షణ తీసుకోవాలని తెలియజేశారు. రాబోయే రోజుల్లో అచ్చంపేట పట్టణంలో ఒక ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు శిక్షణ తీసుకున్న విధంగా కృషిచేస్తానని తెలియజేశారు. అతి చిన్న వయసులో నేషనల్ ఛాంపియన్ కప్ విన్నర్ గా సాధించినందుకు కార్తీక్ ను పలువరు అభినందించారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ రాజు నాయక్,శ్రీధర్ మాస్టర్, అస్లాం మాస్టర్,నాయకులు కాషన్న యాదవ్ పాల్గొన్నారు.

## నీటి సమస్యతో రోడ్డుపై బైఠాయించిన పిట్లం బుడగ జంగం కాలనీ వాసులు



**అక్షర విజేత పిట్లం.** కామారెడ్డి జిల్లా పిట్లం గ్రామంలో నీటి సమస్యతో పిట్లం బుడగ జంగం రోడ్డుపై బైఠాయించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజుల నుండి నీటి సమస్యతో బాధపడుతున్నామని పలుమార్లు పంచాయతీ కార్యదర్శి కి విన్నవించిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు తెలిపారు. సమస్యను ఎన్నిసార్లు గ్రామ కార్యదర్శికి విన్నవించిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు కాలి గింజలతో మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇకనైనా పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా కాలనీవాసులు కోరారు.

# నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా 78 వ స్వాతంత్ర వేడుకలు



**-ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**

**-ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్ జెండా ఆవిష్కరణ**

**-నర్సాపూర్ మున్సిఫ్ కోర్ట్ ఆవరణలో జెండా ఎగరవేసిన జడ్జి అనిత**

**-నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో జెండా ఆవిష్కరణ చేసిన సీఐ జాన్ రెడ్డి**

**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా 78 వ స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పిస్తూ వారు చేసిన పోరాటాలు, త్యాగాలు మరువ లేనివని యాది చేసుకున్నారు. ముందుగా నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లొ నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎంపీడీవో ఆఫీస్ వద్ద స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ జండా ఆవిష్కరణ చేశారు. ఆర్డీవో ఆఫీస్ వద్ద ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. నర్సాపూర్ మున్సిఎఫ్ కోర్టులో కోర్టు జడ్జి అనిత జెండా ఆవిష్కరణ చేశారు. నర్సాపూర్ మున్సిపల్ ఆఫీస్ లో మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు.చివరగా నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో సిఐ జాన్ రెడ్డి స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్రం సిద్ధించిన పరిణామాల గురించి ఆయన మాట్లాడూ తూ భారతదేశానికి వర్తక వ్యాపారం కోసం పోర్చుగీస్, డచ్చు, ఫ్రెంచ్ , బ్రిటిష్ వారు వచ్చి దేశంలోని కొంత మందిని తమకు అనుకూలంగా మార్చుకొని దేశ సంపదను దోచుకున్నారని ఆయన తెలిపారు. బ్రిటిష్ వారు తమ అవసరాల కోసం రైల్వే లైన్లు, ఇతరత్రా సౌకర్యాలను ఏర్పరచుకొని దేశ సంపదను దోచుకొని తమ దేశానికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. దేశంలో మూడు రకాలుగా పోరాటాలు జరిగాయని అతివాదులు, మితవాదులు, అహింసవాదులు స్వాతంత్రం కోసం పోరాటాన్ని సాగించారనీ అన్నారు. వీరిలో గాంధీమాత్ముడు, చాచ నెహ్రూ, భగత్ సింగ్, లాలాజపతిరాయ్, సుభాష్ చంద్రబోస్, సావిత్రి వల్లభాయ్ పటేల్ లాంటివారు ఎందరో మహాత్ములు దేశ స్వతంత్రం కోసం పోరాటం చేశారని ఆయన తెలిపారు. ఈ పోరాటంలో ఎందరో మహనీయులను మనదేశం కోల్పోయిందని తెలిపారు. ఎందరో మహానేతల పోరాట ఫలితమే ఈ స్వతంత్రం మనకు సిద్ధించిందని, 1947 ఆగస్టు 15 అర్ధరాత్రి మన దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని తెలిపారు. ఈ స్వతంత్రం కోసం పోరాటం చేసిన తాగదనుల చరిత్రను మన పిల్లలకు, మన తోటి వారికి, బంధువులకు, ఇతరులకు తెలిపాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా షేట్కార్ సోదరుల జన్మదిన వేడుక పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు





**అక్షర విజేత నిజాంసాగర్** నారాయణఖేడ్ నియోజికవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ లోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో సురేష్ కుమార్ షేట్కార్ జన్మదిన వేడుక 08-08-24
నా సురేష్ కుమార్ షేట్కార్ సందర్భంగా పార్లమెంట్ ఉన్నదున స్థానిక లేకపోవడం తో సోదరుడు నగేష్ షేట్కార్ జన్మదిన సందర్భంగా కలిసి నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత రావు ,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు,ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫైమ్ పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామి, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, యువనేత సాగర్ షేట్కార్ మరియు జహీరాబాద్ పార్లమెంట్ లోని అభిమానులు, కార్యకర్తలు నారాయణఖేడ్ నియోజికవర్గం అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అలాగే సురేష్ కుమార్ షేట్కార్ అభిమానులు తులాబారం చేయడం జరిగింది తధానతారం పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాప్ నిర్వహించడం జరిగింది.

## డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది





**అక్షర విజేత నర్సంపేట/** నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో పూర్తిస్థాయి అడ్మిషన్లు పొందిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఎన్ ఏ సీ గుర్తింపు స్వయం ప్రతిపత్తి సాధించడం వల్లనే కళాశాల అభివృద్ధి చెందిందిఎన్ ఏ సీ గుర్తింపు తో పాటు స్వయం ప్రతిపత్తి కోసం శాసనసభ్యుడిగా ప్రత్యేక కృషి చేయడం జరిగింది యూనివర్సిటీ పాలక మండలిలో ప్రిన్సిపాల్ ను సభ్యులుగా అవకాశం ఇవ్వడం ద్వారా అభివృద్ధి సాధ్యమైనది.కళాశాల అభివృద్ధి కమిటీని (సీడీసీ)ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించడం ద్వారా కలశాలను అభివృద్ధి చేయడం జరిగింది. యూనివర్సిటీ మరియు ఆనాటి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రత్యేక కోర్సులను తీసుకురావడం జరిగింది. గ్రామీణ ప్రాంతా,పెదవిద్యార్థులు ఎక్కువగా చదువుతారు కనుక విద్యార్థులు పోటీ పరీక్షలను ఎదుర్కోవడం కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటుచేయడమైనది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులకు అభివృద్ధి కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనుల్లో దూసుకుపోతున్న ఎల్లారెడ్డి నియోజకవర్గం

## -డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్

**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డ్ నందు టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులు శుక్రవారం రోజున ప్రారంభించారు.అదేవిధంగా ఎల్లారెడ్డి గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు

స్థానిక ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అధికారులు కాంట్రాక్టర్ తో మాట్లాడి ఎల్లారెడ్డి ప్రజల సౌకర్యార్థం డ్రైనేజ్ నిర్మాణం వల్ల నీటి పారుదల సమస్యలు పరిష్కారం అవుతాయి. ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.





# ఘనంగా కుర్తి గెట్ సాయిబాబా ఆలయంలో శ్రావణ ఏకాదశి వరలక్ష్మి పూజ కార్యక్రమాలు





**అక్షర విజేత పిట్లం.** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కుర్తి గేట్ సాయిబాబా ఆలయంలో శ్రావణమాసం ఏకాదశి వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఘనంగా పూర్తి గేట్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు పండితులు బాబా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు మరియు వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నా రు

అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పండితులు బాబా భక్తులు కృష్ణ నారాయణ అంజయ్య లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులంతా అప్రమత్తంగా ఉండండి

**అక్షర విజేత సిద్దిపేట** అకాల వర్షం కారణంగా పురపాలక సంఘం లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆదేశించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ లు మరియు జవాన్ లు తప్పనిసరిగా తమ తమ పరిధిలోని వార్డులలో పర్యటిస్తూ పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని పట్టణంలో ఎక్కడైనా నీరు నిలిచినట్లైతే వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల వద్ద ఉన్న ఫుట్ పాత్ కింద ఉండే చూట్ డ్రైన్ లను సైతం మట్టి,చెత్త ఉంటే తొలగించాలని తద్వారా రోడ్డు పైన నీరు చూట్ డ్రైన్ ద్వారా వెళ్ళిపోతాయన్నారు. ఎక్కడైనా యు జి డి సమస్యలు వచ్చినా వెంటనే యు జి డి కి సంబంధించిన సిబ్బంది సైతం తక్షణమే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే సిద్దిపేట పట్టణంలోని శిథిలావ్థకు చేరిన గృహాలలో ఎవరు కూడా నివాసం ఉండకూడదని శిథిలావస్థకు చేరిన గృహాలు కూలి ఏదైనా ప్రమాదం జరగవచ్చని కావున వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్ళలన్నారు.ఈదురు



గాలుల కారణంగా ఎక్కడైనా చెట్ల కొమ్మలు విరిగిపడినట్లైతే వాటిని సైతం వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు.

# ప్యారిస్ దేశంలో టెక్నికల్ అఫీషియల్ గా ఎన్నికైన పి.డి కొమ్ము రాజేందర్



**అక్షర విజేత నర్సంపేట/** నర్సంపేట పట్టణం యందు షటిల్ ప్లేయర్ ప్లే గ్రౌండ్ ప్రాంగణం యందు నర్సంపేట డివిజన్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గోపాల్ ఆధ్వర్యంలో టెక్నికల్ అఫీషియల్ గా ఎన్నికైన వ్యాయామ ఉపాధ్యాయులు పి.డి కొమ్ము రాజేందర్ ని పూలదండ శాలువా మెమొంటో మిఠాయిలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిద్ధోజు లక్ష్మణ చారి మాట్లాడుతూ ఈనెల ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 5 వరకు ఇతర దేశం ప్యారిస్ నగరంలో జరగబోయే పారా ఒలంపిక్స్ 2024 కు టెక్నికల్ అఫీషియల్ షటిల్ ప్లేయర్ తొలిసారిగా ఎన్నికైన మధ్యతరగతి కుటుంబీకుడు గ్రామీణ ప్రాంతమైన నెక్కొండ స్థిర నివాసి కేసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడావ్యాయామ ఉపాధ్యాయులు పిడి కొమ్ము రాజేందర్ అంచలంచలుగా ఎదుగుతూ అంతర్జాతీయ ఒలంపిక్స్ కు ఎదగడం అభినందనీయమని వారిని స్ఫూర్తిగా తీసుకొని మన ప్రాంతం నుండి ప్రతి క్రీడాకారుడు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ మన ప్రాంతంలో షటిల్ ఇండోర్ కోర్టు ఏర్పాటుకై శక్తివంతంగా కృషి చేస్తా అన్నారు. సన్మాన గ్రహీత కొమ్ము రాజేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం బ్యాడ్మింటన్ క్రీడకు అత్యంత ప్రాధాన్యత ఉంది అంటూ అనేకమంది తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు సైనా నెహ్వాల్, సింధు,శ్రీకాంత్, సాత్విక్, సాయిరాజ్, సిక్కిరెడ్డి లాంటి క్రీడాకారులు ప్రపంచ వేదికల పైన తమ సత్తా చాటుతున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మన ప్రాంత క్రీడాకారులు ఎదగాలని నర్సంపేట పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం సహకరిస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించడానికి కొత్త క్రీడా పాలసీ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ గోపాల్ కార్యదర్శి సిద్ధోజు లక్ష్మణ చారి, కోశాధికారి ఎం శ్రీనివాస్, జాతీయ క్రీడాకారుడు హర్జియా, సునీల్, రాజు,బిట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ రామరాజు సీనియర్ క్రీడాకారులు ఆడెపు సదానందం, సుదర్శన్ రెడ్డి, తిరుపతి, సుశాంత్, తేజ, షఫీ, అహ్మ ద్,మోహన్, రాకేష్ ప్రశాంత్, రంజిత్, నితీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న జడ్పీ మాజీ చైర్పర్సన్







**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా భూపాలపల్లి మంజూర్ నగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ప్రధానార్చకులు శ్రీ తేజస్వరూప్ చే నిర్వహించిన శ్రీ వరలక్ష్మీ వ్రత కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి.

ఈ కార్యక్రమంలో భూపాలపల్లి భక్త జనులు వరలక్ష్మి అమ్మవారి వ్రతంలో పాల్గొన్ని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కేటీఆర్ తీరుపై నిరసన తెలిపిన నర్సంపేట మహిళా లోకం



**అక్షర విజేత నర్సంపేట/ బారాస మాజీ మంత్రి** కేటీఆర్ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. మహిళల్లోకాన్ని అవమానపరచడం జరిగింది. రాష్ట్ర మహిళా లోకం మొత్తం కేటీఆర్ తీరుపై నిరసన తెలపడం జరిగింది.నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట మహిళా మణులు కేటీఆర్ తీరుపై మండిపడ్డారు. దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.కేటీఆర్ తీరుపై వరంగల్ జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ కేటీఆర్ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది.

# టిడిపి నాయకుడు పరామర్శించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**అక్షర విజేత బోనకల్ :** మండల పరిధిలోని రాపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఏనుగు శంకర్రావు ఇటీవల చంద్రుగొండలోని శుభకార్యానికి వెళ్తూ ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి పడి గాయపడగా ఖమ్మం హాస్పిటల్లో చికిత్స చేయించుకోవటం జరిగినది. చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన శంకర్రావు ను శనివారం రాపల్లి లోని వారి స్వగృహంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మధిర నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పరామర్శించడం జరిగినది. వారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట బోనకల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్, రాపల్లి గ్రామ అధ్యక్షులు సాధినేని సీతారామకృష్ణ, తెలుగు యువత నాయకులు ఏనుగు అన్వేష్, బెజ్జం రాయప్ప తదితరులు ఉన్నారు.

# ఎంపీ సోదరునీ జన్మదిన వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే



**అక్షర విజేత పిట్లం** జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ వారి సోదరుడు నగేష్ షెట్కార్ జన్మదిన వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ మా నాగేష్ షట్కర్ లకు పూలమాలలు వేసి ఘనంగా శాలతో సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నావదినను చెట్టుకు కట్టేసిన తమ్ముడు

**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట పట్టణంలో అమానుష ఘటన జరిగింది. డబ్బుల విషయంలో అన్నదమ్ముల మధ్య గొడవ జరగగా అన్న, వదినను తమ్ముడు కనకయ్య గుడి ప్రాంగణంలోని చెట్టుకు కట్టేశాడు. తమ్ముడి దగ్గర రూ. 1.20 లక్షలు అన్న పరశు రాములు తీసుకొని రూ. లక్ష చెల్లించాడు. మిగితా డబ్బు రూ.20 వేలు, మిత్తి ఇవ్వాలంటూ అన్న, వదినలను చెట్టుకు కట్టేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి

### – జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రాథమిక కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జోగులాంబ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు వైద్య సిబ్బందికి సూచించారు. డ్రైడేలో భాగంగా శుక్రవారం ఆయన ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులతో రోగులకు అందుతున్న వైద్యాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో నమోదు అవుతున్న సీజనల్ వ్యాధుల లిస్టును 100% సేకరించాలని గ్రామాలలో ఎక్కడైనా డెంగీ, మలేరియా, డనేరియా కేసులు నమోదు అయితే ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వాటి లిస్టును ఎంపీ ఓ కు అందజేయాలని ఆయన అన్నారు. గ్రామాలలో ఎంపీ ఓ,ఎంపీడీవో పర్యటించి దోమల బెడద రాకుండా ఉండాలంటే గుంతలలో



నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి ప్రత్యేకమైన శానిటేషన్ కార్యక్రమం నిర్వహించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహినుద్దీన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు



**అక్షర విజేత మందమర్రి** వరలక్ష్మీ వ్రతం వేడుకలను స్థానిక కేకే 1 సి ఎస్ పి సమీపంలోని దుర్గామాత ఆలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరించారు. ఆలయ పూజారి నర్సింగ్ భవాని మంత్రాలు వేదాలు మహిళలు ఆయనను అనుసరించారు. తమలపాకులు. పోకలు అరటిపళ్ళు. జాకెట్ పీసులు తదితర సామాన్లతో మహిళలు ఈ పూజకు హాజరై వ్రతాన్ని ఆచరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నర్సింగ్ భవాని మాట్లాడుతూ శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రతం ఆచరించడం వల్ల ఆ కుటుంబం సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళలు తమ సౌభాగ్యం కోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు .తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వరలక్ష్మీ వ్రత మహోత్సవ వేడుకలు



**అక్షర విజేత పిట్లం** పిట్లం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇంటింటా మహిళలు సామూజిక వరలక్ష్మి వ్రత మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గౌరారం గ్రామంలోని మహిళలు శుక్రవారం నాడు శ్రావణ ఏకాదశి సామూహిక వరలక్ష్మి వ్రతం ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్మి దేవి కటాక్షం చాలా గొప్పది, శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతం చేసుకోవడం వల్ల లక్ష్మీ దేవి సిద్దింస్తుందని, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, కీర్తి ప్రతిష్టలు కలుగుతాయని కావున ఈ వ్రతాన్ని అందరు ఆచరించాలి అని తెలిపారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు. అందరూ ఈ కార్యక్రమంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం ఆచరించిన వారి ఇంట్లో లక్ష్మీ మాత కొలువై ఉంటుందని, అష్టశ్వర్యాలు కలుగుతాయి అక్షర విజేత ప్రతినిధితో వారు తెలిపారు.

## నూతన ఎస్సై నిరంజన్ రెడ్డిని కలిసిన జనసేన పార్టీ పెద్దకడబూర్ మండల నాయకులు



**అక్షర విజేత కర్నూల్ జిల్లా బ్యూరో:** పెద్దకడబూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి. నిరంజన్ రెడ్డి ను శుక్రవారం మండల జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన మండల నాయకులు జిలకర గణేష్ మాట్లాడుతూ, ఎస్ఐ నిరంజన్ రెడ్డి తో మండలంలోని శాంతిభద్రతల విషయంపై, జనసేన తరఫున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తామని తెలిపాము. మండలంలోని శాంతి భద్రతలుపై, అసాంఘిక కార్యలాపాలపై, పలు అంశాలపై చర్చించిన అనంతరం, త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి శాంతిభద్రతలపై, అసాంఘిక కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అసాంఘిక కార్యక్రమలకు చెక్ పెట్టే విధంగా కృషి చేయాలని జనసేన పార్టీ ద్వారా కోరాము. ఈ విషయం పై ఎస్సై నిరంజన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించడంలో మీరు కూడా భాగస్వాములు కావాలని, జనసేన పార్టీ తరపున మీరు కూడా మాకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజు, సుభాన్, అనుమేశ్, చిన్నకడబూరు నాయకులు, మహాదేవ, నరసన్న, దొడ్డిమేకల నాయకులు విరూపాక్షి పాల్గొన్నారు.

## మెట్టుపల్లిలో సామూహిక వరలక్ష్మి వ్రతం





**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** అత్యంత భక్తిశ్రద్ధలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామంలోని శ్రీ భక్తాభయాంజనేయ స్వామి దేవాలయంలో గ్రామంలోని మహిళలందరూ సామూహికంగా వరలక్ష్మీ వ్రతంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్ మాట్లాడారు. దేవాలయాన్ని గత 13 సంవత్సరాల క్రితం నిర్మించుకొని ప్రతి సంవత్సరం శ్రావణ శుక్రవారం రోజున గ్రామంలోని మహిళలందరూ కలిసి మూల విరాట్ ఆంజనేయస్వామి, గణపతి, నవ గ్రహములకు మరియు శ్రీ మహాలక్ష్మి, భూలక్ష్మి, బొడ్రాయి దేవతలకు ప్రత్యేకంగా అర్చనలు, అభిషేకాలు, పూజలు చేసి వరలక్ష్మీ వ్రతాన్ని శాస్త్రోక్తంగా వేద పండితులైన బ్రాహ్మణుల చేత నిర్వహిస్తారన్నారు. ఘనంగా నిర్వహించే ఈ వరలక్ష్మీ వ్రతంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా గ్రామస్తులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు తుమ్మ కృష్ణమూర్తి, గ్రామ పురోహితులు కలకుంట్ల రంగాచార్యులు, దేవాలయ మాజీ చైర్మన్ తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి "తులసి మాత భజన బృందం," లలిత మాత కోలాట బృందం, మహిళలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంగ్రాస్ పల్లి గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

### -బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా బంట్వారం మండల పరిధిలోని మంగ్రాస్ పల్లి గ్రామపంచాయతీగా ఏర్పాటు అవుతున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం బంట్వారం మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాపురం శ్రీనివాస్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లెకు పరిపాలన సౌలభ్యం అందించడానికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైనది అన్నారు. బంట్వారం మండలం నుండి బస్వాపూర్, మద్వాపూర్, సుల్తాన్ పూర్ గ్రామాలు నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయని, సుపరిపాలన చేసుకుంటూ అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయని, మండలంలో అనివార్య కారణాలవల్ల గ్రామపంచాయతీ కాలేనటువంటి మంగ్రాస్ పల్లి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ చొరవతో నియోజకవర్గంలో అనివార్య కారణాల వల్ల గ్రామపంచాయతీల కళ కళగానే మిగిలిపోయిన మిగతా గ్రామాల ప్రజల ఆవేదనను అర్థం చేసుకొని అసెంబ్లీలో ఆ సమస్యను ప్రస్తావించగా ఆ నివేదికను అసెంబ్లీ ఆమోదంతో ప్రస్తుతం నూతన గ్రామ పంచాయతీ కళా సాకారమైందని అన్నారు.మండలంలో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు మండల పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు..

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** శ్రావణ శుక్రవారం సందర్భంగా శంకరంపేట మండల వ్యాప్తంగా అతి పవిత్రంగా భావించే వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. పలు దేవాలయాల్లో శ్రావణ శోభ కొట్టొచ్చినట్టు కనిపించింది. పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో వేద పండితులు మహేష్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక వ్రతాలు, కుంకుమార్చనలు ఆచరించి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సౌభాగ్యాన్ని ప్రసాదించు. తల్లి లక్ష్మీ దేవి అంటూ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు దాదిగారు గంగాధర్, ప్రధానోపాధ్యాయులు వీరప్ప, క్రాంతి లాల్, పల్లెబోయిన పున్నయ్య సీతారామ రావు దేశ్పాండే, జైహింద్ రెడ్డి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రుణమాఫీ నిబంధనలు సడలించాలి

**–అర్హులందరికీ రుణమాఫీ వర్తించే వరకు ఉద్యమిస్తాం**

**మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు**





**అక్షర విజేత నంగునూర్:–** నంగునూరు మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం అనంతరం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పిండు కానీ ఇప్పటివరకు రుణమాఫీ కాని వారికి ఏ విధంగా రుణమాఫీ చేస్తారు దాన్ని ఆయా గ్రామాలలో రచ్చబండ పెట్టి వారికి రుణమాఫీ వర్తింపజేసిన తర్వాతనే రుణమాఫీపూర్తవుతుంది కానీ రాష్ట్రంలో 30% రైతులకు రుణమాఫీ చేసి 100% రుణమాఫీ చేసినమని గొప్పలు చెప్పుకుంటున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మీద దొంగ ప్రేమలు దొంగ నాటకాలు చూపిస్తున్నారు వెంటనే అర్హులందరికీ రుణమాఫీ చేయాలని చెప్పి డిమాండ్ చేస్తున్నాను ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పేరాల తిరుపతిరావు సీనియర్ నాయకులు తుంగ కనకయ్య రజనీకర్ రెడ్డి తిరుపతిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా కోరే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదు

**– సంపూర్ణ రుణమాఫీ చేసే వరకు ఉద్యమిస్తాం**

**కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో తెలంగాణ ప్రజలను దగాచేస్తుంది**



**అక్షర విజేత నంగునూరు:–** నంగునూరు మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ మాజీ మంత్రి అని రారీష్ రావు రాజీనామా కోరె నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదు ఎలాంటి ఆంక్షలు లేని రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలి ఖమ్మం జిల్లా వైరాలో మాజీ మంత్రి హరీష్ రావు పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఆరు గారంటీలు 100 రోజుల్లో అమలు చేస్తా అని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసింది.కాంగ్రెస్ పార్టీ ఎనిమిది నెలల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేయలేకనే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్ ల పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులు ఉంటే 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి పూర్తయినట్లు ఖమ్మం సభలో సీఎం రేవంత్ రెడ్డి తెలపడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కంటే ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా కల్లిబల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తుందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి కల్యాణ లక్ష్మి పథకం కింద ఇప్పటివరకు ఎక్కడ తులం బంగారం అందలేదని మండిపడ్డారు.సంపూర్ణ రుణమాఫీ అయ్యేంతవరకు ప్రభుత్వం పై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో మండల బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ రాగుల సారయ్య, మండల అధ్యక్షులు లింగం గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పురేందర్, కిష్టారెడ్డి, రంగు రాజు గౌడ్ మహేందర్ గౌడ్, పరశురాములు గౌడ్, తిరుపతి,తదితరులు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే క్షయ వ్యాధి నివారణ

**–టీబి అలర్ట్ ఇండియా ఇంపాక్ట్ ప్రోగ్రాం సిద్దిపేట జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్**



**అక్షర విజేత నంగునూరు:–** అవగాహనతోనే క్షయ వ్యాధిని నివారించవచ్చునిటీబి అలర్ట్ ఇండియా ఇంపాక్ట్ ప్రోగ్రాం సిద్దిపేట జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం నంగునూరు మండలము రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు పాలమాకుల సబ్ సెంటర్ ను సందర్శించి చేయ నివారణపై స్థానిక సిబ్బందితో మాట్లాడారు. వ్యాధిగ్రస్తులకు మందులు ఇస్తున్న విధానం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీవీ వ్యాధిగ్రస్తులను చులకన చేయకుండా మానవత్వంతో చూస్తూ వ్యాధి తగ్గేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. క్షయ ను ప్రైమరీ దశలోనే గుర్తించినట్లయితే వ్యాధిని నివారించవచ్చున్నారు. ఈ సందర్భంగా వ్యాధి నిర్దారణ కు సంబంధించిన వివరాలను క్లుప్తంగా వివరించారు . క్షయ నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని వ్యాధిని గుర్తించడంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అలాగే సబ్ సెంటర్ పరిధిలోని గ్రామాలను సందర్శించి వ్యాధి గ్రస్తులకూబ్ పలు సూచనలు చేశారు. వారానికి మించి ఎడతెరిపి లేని దగ్గు, సాయంత్రం జ్వరం వచ్చి ఉదయం తగ్గిపోవడం, ఆకలి మందగించడం, బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు ఉంటే తేమడ పరీక్షలుచేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ శివ కిషోర్ రెడ్డి, పీహెచ్ సి సిబ్బంది ఆయా సబ్ సెంటర్ ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీని కలిసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు

**అక్షర విజేత, గోపాలపురం**

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్.ను రాజమహేంద్రవరంలోమర్యాదపూర్వకంగా కలిసిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు . తదితర తెలుగుదేశం నాయకులు



# వివాహ వేడుకలకు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**అక్షర విజేత బనగానపల్లె,** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి క్షేత్ర ఆవరణంలోని రైతు సంఘం సత్రంలో బనగానపల్లి మండలం జోలపురం గ్రామానికి చెందిన పేరు చిన్న నరసింహుడు కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లి మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాలరెడ్డి, వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేసే రెడ్డి పాల్గొన్నారు.

# రహస్యంగా పిడిఎస్ బియ్యాన్ని సేకరించే రైస్ మిల్ పై దాడి చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు



**అక్షర విజేత రామకృష్ణాపూర్** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదిల్ పెట్ గ్రామ శివారులో గల నీలం బ్రదర్స్ రైస్ మిల్లు వారు చుట్టుపక్కల గ్రామాల నుండి రాత్రిపూట రహస్యంగా ప్రభుత్వ చౌక ధరల బియ్యం కొనుగోలు చేస్తున్నారనే సమాచారం మేరకు అర్ధరాత్రి సమయంలో టాస్ఫోర్స్ సిబ్బంది అలాగే రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహించిన సంయుక్త దాడిలో 20 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకోవడం జరిగింది.ఆ సమయంలో రైస్ మిల్ యాజమాన్యం రైస్ మిల్ కు సంబంధించిన సీసీ కెమెరాలు ఆఫ్ చేసి సంచులలో నుండి బియ్యం కుప్పగా పోస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. పిడిఎస్ రైస్ రామకృష్ణాపూర్ పోలీస్ వారికి అప్పగించగా తదుపరి చర్యల నిమిత్తం సివిల్ సప్లై అధికారులకు అప్పగించడం జరిగింది.

# వివోఏల పనితీరు భేష్

**–ఉత్తమ అవార్డుకు ఎంపికైన కొడిచర్ల వివోఏ.**

**–జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యేల చేతుల మీదుగా అవార్డు అందుకున్న మంజుల.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధిలో గ్రామీక సంఘాల వివోఏ. ల పనితీరు బాగుందని అన్నారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా డి ఆర్.డిఓ.శ్రీలత. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం కోడిచెర్ల గ్రామంలో వివో ఏ గా విధులు నిర్వహిస్తున్న ఆర్.మంజుల కు ఉత్తమ వివోఏ గా ఎంపిక కావడం జరిగింది.ఇందులో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో జిల్లా కలెక్టర్ శశాంక, డి ఆర్.డిఓ.శ్రీలత,షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా డిఆర్డిఓ,కలెక్టర్ మాట్లాడుతూ,,, గ్రామాల్లో మహిళా సంఘాల పనితీరు బాగుందని, ఇందుకోసం మహిళలను చైతన్యపరుస్తు,అని రంగాల్లో చైతన్యం చేస్తున్న గ్రామ సంఘాల వివోఏ ల పనితీరు బాగుంటుందని కితాబిచ్చారు.ఇలాగే ప్రతి ఒక్కరూ మరింత కష్టపడి మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తూ,ప్రతి ఒక్కరూ అవార్డులను గెలుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి

## -పట్టణంలోని బిజెపి నేతలు ఘన నివాళి



అక్షర విజేత, తాండూరు తాండూర్ పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ అన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ , జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్ , రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు గాజుల శాంత్ కుమార్ , తాండూర్ బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం , పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ , చిదిరి ప్రకాష్, బూత్ అధ్యక్షులు వడ్డే సాయిలు మరియు బబ్లు నివాళులు అర్పించడం జరిగింది.

# ప్రమాదశత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి



అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని అచంపేట్ గ్రామానికి చెందిన ఎం డీ బాబు %ూ/శీ% మహబూబ్, వయస్సు:21 %ఎతీం%, నిన్న పొద్దున బర్రెలు మెపడానికి అడవికి వెళ్లి అక్కడ ప్రమాదవాషత్తున కాలు జారీ గంగసాని గుంట అచంపేట్ శివార్లులో పడి ఈత రాక నీటిలో మునిగి చనిపోయినాడు అని అతని తండ్రి మహబూబ్ దరఖాస్తు ఇవ్వగ కేసు నమోదు చేయనైనది ఎస్సై సుధాకర్ తెలిపారు

# మహిళపై థర్డ్ డిగ్రీ పోలీసులపై తొలి కేసు నమోదు

## -డిటెక్టివ్ ఇన్స్పెక్టర్,నలుగురు కానిస్టేబుళ్లపై ఎఫ్ఐఆర్





అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన వ్యవహారంలో పోలీసులపై తొలి కేసు నమోదైంది. సస్పెన్షన్‌లో ఉన్న షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ (డీఐ) రామిరెడ్డి,నలుగురు కానిస్టేబుళ్లపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం,ఉద్దేశపూర్వకంగా హింస,మారణా యుధాలతో దాడి తదితర సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.బాధితురాలు మల్కాపురం సునీత ఈ నెల 11న ఫిర్యాదు చేయగా అదే రోజు కేసు రిజిస్టర్ అయింది."షాద్‌నగర్ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన సునీత రోజువారీ కూలీ.ఆమెకు భర్త,ఇద్దరు పిల్లలున్నారు.జులై 30వ తేదీ సాయంత్రం 6 గంటల సమయంలో షాద్‌నగర్ డీఐ రామిరెడ్డి,నలుగురు పోలీసులు సునీత, ఆమె భర్త భీమయ్యలను స్టేషన్‌కు తీసుకెళ్లారు.నాగేందర్ అనే వ్యక్తి ఇంట్లో చోరీకి సంబంధించి విచారించేందుకని తీసుకెళ్లిన పోలీసులు తొలుత భీమయ్యను కొట్టారు.తర్వాత సునీతకు భర్త నిక్కరు తొడిగి లాఠీతో కొట్టారు.ఇద్దరు పోలీసులు తొడభాగంపై కాళ్లతో తొక్కుతుండగా ఛాతీభాగంలో రబ్బరుతో కొట్టారు. ఈ విషయం ఎవరికైనా చెబితే పెట్రోలు పోసి తగలబెడతామని బెదిరించారు.రాత్రి 2 గంటల వరకూ స్పృహ తప్పేలా హింసించారు.సునీత కుమారుడు జగదీశ్వర్‌నూ కొట్టారు.ఆ తర్వాత ఫిర్యాదు దారు నాగేందర్ కారులోనే ఇంటికి పంపించారు" అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. నిరుపేదనైన కారణంగా తీవ్రంగా కొట్టిన డీఐ రామిరెడ్డి ఇతర పోలీసులపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు.తనకు ప్రాణహాని ఉందని, తగిన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

### 'కేసు సీబీఐకి అప్పగించాలి : మానవ హక్కుల కమిషన్ డిమాండ్.

షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సునీతపై దాడి వ్యవహారంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)లో పిటిషన్ దాఖలైంది.ఈ మేరకు న్యాయవాది,సమతా సైనిక్‌దళ్ న్యాయ సలహాదారు డాక్టర్ బి.కార్తీక్ నవయన్ గురువారం ఫిర్యాదు చేశారు.సునీతపై దాడికి పాల్పడిన డీఐ రామిరెడ్డి,నలుగురు కానిస్టేబుళ్లను సర్వీసు నుంచి తొలగించాలని,అరెస్టు చేసి శిక్షించాలని పిటిషన్‌లో కోరారు.కేసు సీబీఐకి అప్పగించి దర్యాప్తు నిష్పాక్షికంగా జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద బాధితురాలికి పరిహారంతో పాటు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు..

# డబ్బులు వసూలు చేశారు వాటర్ కార్డులు ఇవ్వటం మరిచారు

**-పైసలు వసూలు చేసి రెండు సంవత్సరాలైనా ప్రజలకు మాత్రం కార్డులు ఇవ్వలేదు**

**-175 మంది దగ్గర 350 నుంచి 400 వరకు వసూలు**

**-మా పైసలు మాకు ఇవ్వాలంటూ గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ చుట్టుప్రదక్షిణలు**





అక్షరవిజేత:నర్సింహులపేట మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామంలో మినరల్ వాటర్ కార్డులు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాల క్రితం 175 మంది దగ్గర 350 నుంచి 400 వరకు డబ్బులు వసూలు చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రామన్నగూడెం గ్రామంలో డబ్బులు ఇచ్చిన ప్రజలు కొన్ని రోజులుగా గ్రామపంచాయతీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. డబ్బులు తీసుకొని రెండు సంవత్సరాలు అయినా కార్డులు మాకు అందలేదు ఇస్తే కార్డులైన మాకు ఇవ్వండి లేదంటే వసూలు చేసిన డబ్బులు అందరికీ పంచాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### పంచాయతీ కార్యదర్శి సాయిరెడ్డిని వివరణకోరగా

రామన్నగూడెం గ్రామంలో మినరల్ వాటర్ కార్డులు ఇస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసి రెండు సంవత్సరాలైనా కార్డులు మాకు ఇవ్వలేదని గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రతిరోజు వచ్చి అడుగుతున్నారు. ఎవరు వసూలు చేశారో విచారణ జరపి తెలుసుకొని ప్రజలకు కార్డులైన ఇప్పిస్తా లేదంటే ఎవరి పైసలు వారికి ఇప్పించేలా చూస్తాను అని వివరణ ఇచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన " ప్రో" కోదండరాం



అక్షర విజేత,తాండూరు: తాండూర్ నియోజకవర్గ (టీజేఎస్) ఇన్చార్జ్. పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ సాంబూర్ సోమశేఖర్ అన్నారు.
శుక్రవారం తెలంగాణ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా నియమించడం ఆయన శాసనమండలిలో ప్రమాణస్వీకారం చేయడం పట్ల శుభాకాంక్షలు

**-తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా పదవి ఇవ్వాలి**

**-టీజేఎస్ తాండూరు ఇంచార్జ్ సాంబూరు సోమశేఖర్**

**-ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారం పట్ల శుభాకాంక్షలు**

తెలిపారు ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ టీజేఏసీ అధ్యక్షునిగా స్వరాష్ట్ర ఉద్యమాన్ని సమర్ధవంతంగా నడిపించి స్వరాష్ట్ర కల సాకారం లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి, ఉద్యమ శక్తి కోదండరాం తెలంగాణ రాష్ట్ర జనసమితి అధ్యక్షుడు( టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రొ. కోదండరాం స్వరాష్ట్ర ఉద్యమాన్ని సమర్ధవంతంగా నడిపించి స్వరాష్ట్ర కల సాకారం లో కీలక పాత్ర పోషించారు ఆయన శాసనమండలిలో ,ప్రభుత్వంలో నిరుద్యోగ,విద్యార్థి,కర్షక, కార్మిక, యువజన గొంతుకగాలి మారతాడాని సమస్యల పరిష్కారం దిశగా ఆయన కృషి చేస్తారని, తెలంగాణలో అన్నీ రంగాలపై ఆయనకు అవగాహన ఉంది అని ముఖ్యంగా విద్యారంగం పై ఆయనకు సంపూర్ణ అవగాహన ఉన్న కారణంగా ప్రొ. కోదండరాం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా నియమించి రాష్ట్రం లో విద్యా సంస్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టాలని ఆయన ఆకాంక్షించారు.

# వైభవంగా వరలక్ష్మీ పూజ

**-రియల్ ఎస్టేట్ వ్యాపారి శంకర్ యాదవ్ నివాసంలో జరిగిన పూజ**

**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న దంపతులు**

**- హాజరైన ప్రముఖులు నాయకులు**



అక్షర విజేత, తాండూరు తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, సాయిపుత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ అధినేత భావనోళ్ల శంకర్ యాదవ్ నివాసంలో శుక్రవారం వైభవలక్ష్మీ పూజ వైభవంగా జరిగింది. మహిళలు తమ భర్త క్షేమంతో పాటు సౌభాగ్యం కోసం, కోరిన కోర్కెలు నెరవేరాలని వైభవలక్ష్మీ వ్రతం నిర్వహించడం హిందూ సంప్రదాయం. ఇందులో భాగంగా శ్రావణమాసం రెండవ శుక్రవారం తాండూరు పట్టణంలోని భావనోళ్ల శంకర్ యాదవ్ నివాసంలో ఆయన సతీమణి చంద్రకళ వరలక్ష్మీ వ్రత పూజ నిర్వహించారు. ఈ పూజలో శంకర్ యాదవ్, చంద్రకళ దంపతులు పాల్గొని వేద పండితులు విశ్వం పంతులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, బందుమిత్రులు, పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు హాజరు కావడంతో వారి ఇంట సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో
వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, డాక్టర్ సంపత్ కుమార్, తాండూరు మాజీ జెడ్పీటీసీ గౌడి మంజుల, బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనీయర్ నాయకులు విజయ్ కుమార్ యాదవ్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలు, మాజీ చైర్ వైస్ పర్సన్ పట్లోళ్ల రత్నమాల, కౌన్సిలర్లు నీరజాబాల్ రెడ్డి, బాలప్ప, ప్రభాకర్ గౌడ్, చెంగోల్ మాజీ ఎంపీటీసీ రత్నమాల రాము, సన్నిహితులు అరవింద్, సిరిగిరిపేట్ రాజ్ కుమార్, డి.మల్ రెడ్డి, సీనీయర్ న్యాయవాది కుర్వ శ్రీనివాస్, న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డి, న్యాయవాది పాశం రవికుమార్, సాహు లక్ష్మీకాంత్, బంటారం మాజీ ఎంపీపీ రాములు యాదవ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com